ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 31 మే, 2026 | పేజీలు :06

## ఓటర్ల జాబితాలతో బిజెపి ప్రమాదకర రాజకీయాలు



వివరాలు మెయిన్‌లో...

# సుదనపల్లి గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు

### వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు



**ప్రజా పక్షం/హసన్ పర్తి :** మండలం పరిధిలోని సుదనపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం జి ఎన్ అర్ ఇ జి ఎస్ ) ద్వారా రూ.10 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్డు, అంగన్‌వాడీ భవనాన్ని శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు ,కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గ్రామాల్లో మెరుగైన మౌలిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి రహదారులు, విద్యా, ఆరోగ్య, సంక్షేమ రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.సుదనపల్లిలో నిర్మించిన సిసి రోడ్డు వల్ల గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని అన్నారు. అలాగే నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనం ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు మెరుగైన సేవలు అందే అవకాశం కలుగుతుందని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు, ప్రాథమిక విద్యా బోధనకు అనుకూలమైన వాతావరణం కల్పించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి పనిని దశలవారీగా పూర్తి చేస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామనిప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ అభివృద్ధి పనులు పూర్తికావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆకారపు లక్ష్మి లింగస్వామి, ఉప సర్పంచ్ ఆళ్ల దేవేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజు, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూరు ఎఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి తో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఒకే కాన్పులో 'ముగ్గురు' మగ శిశువులు!



## ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి

ధాన్యం కొనుగోళ్లు సజావుగా ని ర్వహిస్తూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశి ంచారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో అదనపు కలెక్టర్ బెన్షాలోంతో కలిసి సంబంధిత అధికారుల తో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ధాన్యం సరఫరాకు కావల్సిన మేరకు డాక్టర్లు, లారీలు సమకూర్చాలని, ధాన్యం రవాణా, కొనుగోళ్ల నిర్వాహణను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు. హమాలీలు అందుబాటులో ఉంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.

వివరాలు మెయిన్‌లో...



## మక్కల కొనుగోలు నిలిపివేతపై రైతుల ఆగ్రహం



తాడ్వాయి మండలంలోని బీరెల్లి గ్రామంలో 20 రోజులుగా మక్కల కొనుగోలు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రింబవళ్లు కష్టపడి, చెమటోడ్చి పండించిన మక్కలను అమ్ముకుందామని వస్తే సహకార సొసైటీ కేంద్రం అధికారుల నిర్లక్ష్యం వలన రైతులు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది.

వివరాలు మెయిన్‌లో...

# పేద బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం



ప్రజాపక్షం/తొర్రూరు : పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డిల సహకారంతో నిరుపేద కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మడిపెల్లి మాజీ ఎంపిటిసి జక్కా మహబూబ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన నకిరేకంటి స్వప్న, కంఠాయపాలెం గ్రామంలో చిలుక సారయ్య, పల్లె సోమలక్ష్మి, బొమ్మెర సోమక్కలు మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కా మహబూబ్‌రెడ్డి, జక్కా ఇంద్రసేనారెడ్డిలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి బాధిత కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.మూడువేల చొప్పున రూ.12వేలు, ఒక్కొక్క కుటుంబానికి 25కేజీల బియ్యాన్ని అందజేశారు. బొమ్మెర సోమక్క కుటుంబ సభ్యులకు మహబూబ్ రెడ్డి స్ఫూర్తితో కంఠాయపాలెంలో మూడవ వార్డు సభ్యులు పంజాల అల్లూరు 25కిలోల బియ్యాన్ని ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మహబూబ్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిల ఆశీస్సులతో మండలంలోని నిరుపేద బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తానని అన్నారు. పార్టీలకతీతంగా పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ మాధవి సపత్, ఉప సర్పంచ్ సుజాత సుధాకర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెన్నెం సోమిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు రావుల వెంకట్‌రెడ్డి, మాధవి సాయిలు, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు వెంకన్న, నాయకులు వెంకన్న, వెంకటేశ్వర్లు, మీనారెడ్డి, ఉపేందర్, కుమార్, వీరస్వామి, సోమన్న, జైరుద్దీన్, సంపత్, ఉదయ్‌కుమార్, మురళి, వెంకటాచారి, యర్రం రాజు యాదవ్, సంపత్, వెంకన్న, మధు, ఆంజనేయులు, శ్రీనివాస్, ప్రవీణ్, ప్రభాకర్, రమేశ్, అంజయ్య, చిన్న సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో పెన్షన్ల మంజూరుపై సమావేశం

ప్రజాపక్షం/ములుగు:మున్సిపాలిటీ కార్యాలయం ములుగు నందు శనివారం కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పెన్షన్ మంజూరీ ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించుటకు ఆమోదం గురించి, వీధి దీపాల కొనుగోలు ఆమోదం కొరకు, పురపాలక సంఘ కార్యాలయ రేకుల షెడ్డు మరమ్మత్తు కొరకు ఆమోదం గురించి పరిపాలన అనుమతికై కౌన్సిల్ సభ్యులతో చర్చించి తీర్మానించారు. ఈ సమావేశానికి వైస్ చైర్‌పర్సన్‌తో పాటు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమిషనర్‌తో పాటు కార్యాలయ సిబ్బంది, మేనేజర్ రాజేందర్, ఏఈ భరత్, టిపిబిఓ కిరణ్, హెల్త్ అసిస్టెంట్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఉదయ్ కిరణ్, ఆర్ఐ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ రమేష్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

ప్రజాపక్షం/గోవిందరావుపేట:మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ పిలుపునిచ్చారు నేటి ఉదయం 9:00 గంటలకు ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోని ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ హాజరుకానున్నారు ఈ నేపథ్యంలో గోవిందరావుపేట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు అనుబంధ సంఘాల ప్రతినిధులు మహిళా నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పాలడుగు వెంకటకృష్ణ కోరారు.

## లక్ష్మీపురంలో స్థానిక కమిటీల ఏర్పాటు

ప్రజాపక్షం/గోవిందరావుపేట:మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీలో బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కమిటీల ఏర్పాటు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా బాల వికాస ప్రోగ్రామ్ మేనేజర్ మంజుల రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్వయం ప్రతిపత్తి ప్రజల భాగస్వామ్య అభివృద్ధి దిశగా ఈ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు విద్య ఆరోగ్యం పారిశుద్ధ్యం తాగు నీరు వ్యవసాయం మహిళా సాధికారత యువత అభివృద్ధి తదితర రంగాల్లో కమిటీలను ఏర్పాటు చేసి వాటి ప్రతినిధులతో అభివృద్ధి కమిటీని రూపొందించినట్లు తెలిపారు గ్రామ సమస్యలను గ్రామస్థులే పరిష్కరించే విధంగా ఈ వ్యవస్థ పనిచేస్తుందన్నారు సీనియర్ కోఆర్డినేటర్ వసంత మాట్లాడుతూ మహిళలకు కమిటీలలో ప్రాధాన్యత కల్పించడం ద్వారా మహిళా సాధికారతకు మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లకవత్ జిమ్మిలాల్ బాల వికాస ప్రోగ్రామ్ మేనేజర్ మంజుల రెడ్డి సీనియర్ కో ఆర్డినేటర్ వసంత కో ఆర్డినేటర్ రాజ్‌కుమార్ డెవలప్‌మెంట్ ఏజంట్లు వినయ్ కుమార్ శంకర్ గ్రామ పెద్దలు మహిళలు యువకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభం

### గూడూరు మండలంలోని ఐదు పాఠశాలలకు అనుమతి: ఎంఇఒ ఆడెపు సుజాత

ప్రజాపక్షం/గూడూరు; చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్యను ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.2026–27 విద్యా సంవత్సరానికి గాను గూడూరు మండలంలోని ఐదు ప్రభుత్వ పాఠశాల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి (ఎంఇఒ) ఆడెపు సుజాత తెలిపారు.ఈసందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజుల భారాన్ని తగ్గించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.మండలంలోని జెడ్పిహెచ్‌ఎస్ పోనుగోడు ఎంపియూపిఎస్ అప్పరాజుపల్లి ఎంపీయూపిఎస్ కొల్లాపురం ఎంపీయూపిఎస్ రాజన్‌పల్లి ఎపిపిఎస్ గూడూరు పాఠశాలలు ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు ఎంపికైనట్లు తెలిపారు.మూడు నుంచి ఐదు సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన చిన్నారులకు ఈ తరగతుల్లో ప్రవేశం కల్పించనున్నట్లు ఆమే వెల్లడించారు.పిల్లల వయస్సుకు అనుగుణంగా ఆకర్షణీయమైన సృజనాత్మకమైన ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.పుస్తక విద్యకే పరిమితం కాకుండా ఆటలు పాటలు కథలు సృజనాత్మక కార్యకలాపాల ద్వారా బోధన చేపట్టే విధంగా ప్రత్యేక పాఠ్య ప్రణాళికను అమలు చేయనున్నట్లు వివరించారు.ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని మండలంలోని తల్లితండ్రులు సద్వినియోగం చేసుకుని తమ చిన్నారులను సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈవో సుజాత కోరారు. ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయడంలో ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆమే అభిప్రాయపడ్డారు.

## అమ్మమాట– అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహణ

ప్రజాపక్షం/గోవిందరావుపేట:పసర సెక్టార్ పరిధిలోని పాపయ్యపల్లి గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మూడు సంవత్సరాలు నిండినప్రతి చిన్నారిని అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రుకు సూచించారు అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్నప్రీ ప్రైమరీ విద్య తెలుగు భాషతో పాటు ఇంగ్లీష్ భాష బోధన చిన్నారుల శారీరక మానసిక మేధో సామాజిక భాషా వికాసం కోసం చేపడుతున్న కార్యక్రమాల పై తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా తల్లులతో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు మూడు సంవత్సరాలు నిండిన పిల్లల ఇళ్లను సందర్శించి వారిని అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఆర్ శారద అంగన్వాడీ టీచర్ వనిత బాయి ఆయా కమల సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నాన్ టీచింగ్ ఉద్యోగులకు నేరుగా వేతనాలు అందించాలి

ప్రజాపక్షం/ తొర్రూరు : బిసిగురుకులాల్లో పని చేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులకు నేరుగా వేతనాలు అందించి రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని గురుకుల విద్యాలయ సొసైటీ సెక్యూరిటీ, స్వీపింగ్, శానిటేషన్ ఉద్యోగుల కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు వెంకన్న నాయక్ కోరారు. శనివారం హైదరాబాద్‌లోని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ గత 2017 బిసిగురుకులాల్లో నాన్ టీచింగ్ ఉద్యోగులుగా పని చేస్తున్నామని, గతంలో తాము పని చేస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ ఖాతా నుండి తమ ఖాతాకు వేతనాలు జమ అయ్యేవని, ప్రస్తుతం ప్రభుత్వం ఏజెన్సీకి అప్పగించిందని, ఈ విధానంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా ఖాతాలో వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.బాలకృష్ణ, కోశాధికారి హుస్సేన్, ఉపాధ్యక్షులు బస్వరాజ్ గౌడ్, విజయలక్ష్మి, సహాయ కార్యదర్శులు అన్నమయ్య, ప్రవీణ్, సభ్యులు కుమార్, మధుబాబు, హేమ, ఉషాలక్ష్మి, ఉమాదేవి, నాగలక్ష్మి, విజయ భాస్కర్ పాల్గొన్నారు.

## గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయాలి

### రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కాంతారావు



ప్రజాపక్షం/మంగపేట :తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రినెం.1033/77 ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుందని దానిని పురస్కరించుకొని గ్రామాలలో కూడా అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. 21 సెప్టెంబర్ 1977 న సంఘం ఆవిర్భవించడం జరిగిందని నాటి నుండి నేటి వరకు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల వేడుకలను సంఘం వ్యవస్థాపకులు జెబి రాజు, రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ ఐలయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో కూడా అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేయాలని చెప్పారు. సెప్టెంబర్ 21న హైదరాబాదులో జరిగే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు గ్రామ మండల జిల్లాల నుండి అధిక సంఖ్యలో కుల మతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాలైన ఎస్‌సి, ఎస్‌టి,బిసి మైనార్టీ కులాల వారు అంబేద్కర్ వాదులు మేధావులు శ్రేయోభిలాషులు వివిధ సంఘాల రాజకీయ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో హాజరై గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అలాగే గ్రామ, మండల, జిల్లాలో కూడ ఆవిర్భావ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ఆర్గ నైజింగ్ కార్యదర్శి దిగొండ కాంతారావు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీతో లబ్ధిదారులకు ఊరట

ప్రజాపక్షం/గూడూరు;ఆర్థిక ఇబ్బందులతో చికిత్సలు ఇతర అత్యవసర అవసరాల కోసం ఎదురు చూస్తున్న పలువురు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను శనివారం గూడూరు మండల కేంద్రంలో లబ్ధిదారులకు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి మాజీ ఎంపిపి నూనవత్ రమేష్ నాయక్ వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కత్తి స్వామి రమేష్ నాయక్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు.భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని చెప్పారు.పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని వారు అన్నారు.ఈకార్యక్రమంలో మండల నాయకులు కోరే కుమరస్వామి కుండె కిషన్ కందికట్ల భిక్షపతి మాజీ సర్పంచ్ కట్ల విష్ణు హెచ్ శివ మధుకర్ గౌడ్ గోపగాని యాదగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## కిశోర బాలికల సంఘాల నాయకులకు అవగాహన



ప్రజాపక్షం/ములుగు:ములుగు జిల్లాలోని స్నేహ సంఘం ల..కిశోర బాలికల సంఘాల నాయకులకు అవగాహన సదస్సు జిల్లా స్థాయిలోని ములుగు మండల సమైఖ్యలో ప్ర జాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఒ స్నేహ సంఘాల ఆవశ్యకత, స్నేహ సమ్మర్ క్యాలెండర్ 2026, 2 మే 2026 ను ండి 10 జూన్ 2026 వరకు జరుగు 13 థీమ్స్ గురించి వివరించారు. అందులో ముఖ్యంగా ఆరోగ్య మేళా, అనిమియాపై అవగాహన, బాలికల ఆరోగ్య సమస్యయలు, బాలికలకు సురక్షిత గ్రామం, నా అవసరాలు, మా సవాళ్లు, ప్రభుత్వ పథకాలు సదుపాయాలు, ఆర్థిక నిర్వహణ, శారీరక వ్యాయామం, ప్రాముఖ్యత క్రీడలు, ఆటలు, యోగ ప్రాముఖ్యత, విద్య, కెరీర్ మార్గదర్శకత్వం, విద్య ప్రాముఖ్యత, నైపుణ్యాల అభివృద్ధి, స్మార్ట్ ఫోన్ వినియోగం, సైబర్ ఆన్‌లైన్ భద్రతా అవగాహన, స్వతంత్ర ప్రయాణ అవకాశాల ద్వారా బాలికల సాధికారత 18 సంవత్సరాల బాలికలకు సైకిల్ తొక్కే శిక్షణ, తల్లిదండ్రులకు కృతజ్ఞత తెలప డం వంటి అనేక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఒ కె చంద్రశేఖర్, జిల్లా సమైక అధ్యక్షులు పద్మ, డిడబ్ల్యూఓ ప్రేమలత, డిఇఒ సిద్ధార్థ రెడ్డి, లీగ ల్ సర్వీస్ మహేందర్, విమెన్ ఎంపవర్‌మెంట్ రమాదేవి, షీ టీం ఎస్ఐ మౌనిక, అడిషనల్ డిఆర్‌డిఒ గొట్టే శ్రీనివాస్, డిపిఎంఎస్, ఏపిఎంఎస్, సిసిఎస్, విఓఎస్, గ్రామ సంఘాలలీడర్లు,స్నేహసంఘాలలీడర్లు సభ్యులు పాల్గొన్నా రు.

# మన హక్కులు –మన గొంతు

జనగామ కలెక్టరేట్‌లో బాలికల మాక్ పార్లమెంట్

ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన కార్యక్రమం

**ప్రజాపక్షం/జనగామ:** మన హక్కులుమన గొంతు నినాదంలో జనగామ కలెక్టరేట్‌లో శనివారం బాలికల మాక్ పార్లమెంట్ జరిగింది. విద్యార్థులు సభాపతులు, మంత్రులుగా మారి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటేలా కార్యక్రమం నిర్వయించారు. బాలికలు నిర్వహించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. జిల్లా కలెక్టర్ సందీప్‌కు మార్ ఝా సమక్షంలో ఈ కార్యక్రమం జరగగా బాలల హక్కులు, బాలికల భద్రత, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, సమాజిక సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమం జరిగింది. ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థగ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వే హ సంఘాల సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం జ రిగింది. వివిధ మండలాల నుండి ఎంపికైన బాలికలు సభాపతి, మంత్రులు, ప్రతిపక్ష సభ్యులు, ప్రజా ప్రతినిధులుగా పాత్ర పోషించారు. సభా నిర్వాహణ, చర్చలు, ప్రశ్నోత్తరాల ద్వారా ప్రజాస్వామ్య పద్ధతిలో పార్లమెంట్‌లో జరిగే సంఘటనలు ఉట్టిప డేలా తమ అభిప్రాయా లు వ్యక్తం పరిచారు. బాలికల భద్రతకు సంబంధించి పోక్సో చట్టం సూబర్ నేరాల నివారణ, గుడ్ టచ్‌బ్యాడ్ టచ్, మహిళా హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 వంటి అంశాలపై చర్చించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, సైబర్ వేధింపులు, మోసాలు వ oటి వాటిపై చర్చించ డంతో పాటు 1930 హెల్ప్‌లైన్‌ను సంప్రదించడంపై ప్రశ్నలు, ఉప ప్రశ్నలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ బాలికలు తమ హక్కులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాన్నారు. నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన వంటి వాటి కోసం మాక్ పార్లమెంట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బాలికల రక్షణ, సంరక్షణ, బాల్య వివాహాల నిర్మూలణకు 1098 నెంబర్‌ను సంప్రందించాలన్నారు. ఇంట్లో ఏమైనా సమస్యలు తలెత్తితే సఖి సహాయ కేంద్రాన్ని, భరోసా కేంద్రం 100 డయల్ చేయాలని, గుట్కా, పోగాకు, గంజాయి విక్రయాల సరఫరాపై నిషేధం ఉన్నందున అలాంటి అలవాట్లకు బానిస అయితే ఈగల్ బృందానికి సమాచారం ఇవ్వాలన్నారు. పాఠశాలల్లో తరగతి గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్డు వంటి వాటిపై స్నేహ సంఘాలు చర్చించుఅలనానరు. పాఠశాలల్లో ఆహార భద్రతపై కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన 18004256605 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. పోక్సో, వేధింపులు, హింస వంటి వాటిపైనా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. మాక్ పార్లమెంట్ ద్వారా విద్యార్థుల్లో వ్యక్తిత్వ నైపుణ్యాలు, నాయకత్వ సామార్థ్యయలు పెరుగుతాయన్నారు. డిసిపి రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని, ప్రధానంగా తమ హక్కులు, బాధ్యతల గురించి తెలుసుకోవాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ భాస్కర్, ఏపిడి నూరుద్దీన్‌తో పాటు ఇతర అధికారులు, పాల్గొన్నారు.

## నాలుగు పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులకు అనుమతి

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లో 2026–2027 విద్యా సంవత్సరం నుండి ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ అధికారి(డిఇఒ) అనుమతి మంజూరు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి రవి తెలిపారు. మండలంలోని ఎంపిపిఎస్ వెంకటాపురం, ఎంపిపిఎస్ నెక్కొంద, ఎంపియుపిఎస్ బంజరపల్లి, ఎంపియుపిఎస్ చిన్న కొర్పోల్ పాఠశాలల్లో ఈ తరగతులు ప్రారంభం కానున్నాయి. ఈ పాఠశాలలకు ప్రీ ప్రైమరీ టీచర్, ఆయా పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాలు కోసం నెక్కొండ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని ఎంఇఒ సూచించారు.

## ఉపేందర్ కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండల కేంద్రానికి చెందిన సూదనపు ఉపేందర్ ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన దశదినకర్మ సందర్భంగా 1994–95 విద్యా సంవత్సరంలో నెక్కొండజెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో కలిసి చదివిన క్లాస్‌మేట్ మిత్రులు ఉపేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపేందర్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన సతీమణి శోభ, కుమారుడు రాకేష్‌కు మనోధైర్యం చెప్పారు. అలాగే క్లాస్‌మేట్ మిత్రుల తరుపున రూ.35,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యేడి శ్రీనివాస్, పలుసం పూర్ణచందర్, పాలకపాటి రవిబాబు, కందిక చెన్నకేశవులు, బొమ్మెరబోయిన రమేష్, కోర్ల సుధాకర్, రామ్మోహన్ రావు, వెంకన్న, బి వెంకటేశ్వర్లు, ముంజాల గోపినాథ్, శ్రీనివాస్, కొంకాల రమేష్, దేవేందర్, కందిక శ్రీనివాస్, తురాయి రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొని ఉపేందర్‌కు నివాళులు అర్పించారు. మిత్రుడి కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావించి ఈ సహాయాన్ని అందించినట్లు క్లాస్‌మేట్ మిత్రులు తెలిపారు.

## కార్మిక హక్కుల పరిరక్షణలో సిఐటియు ముందంజ

**ప్రజాపక్షం/నెక్కొండ:** కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం సిఐటియు అని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి వెంకటయ్య అన్నారు. సిఐటియూ 56 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెక్కొండ గ్రామ పంచాయతీ కేంద్రంలో యూనియన్ అధ్యక్షుడు ఈదునూరి సాయిలు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1970 మే 30న ఆవిర్భవించిన సిఐటియు కార్మికుల కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ, సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత, మహిళా కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు సాగిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులకు విఘాతం కలిగిస్తున్నాయని విమర్శించారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులు ఐక్యంగా ఉద్యమించి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెరుగుమదర్ కనకం, కృష్ణ, బస్కే శ్రీను, గుజ్జునూరి రాజు, ఈదునూరి వెంకటేష్, ఆదిరెడ్డి, సింగారపు యాకయ్య, సింగారపు స్వామి, నాగేష్, సూరమ్మ, ఉపేంద్ర, రామ, నరసమ్మ, జంజాల సబిత, రాజ్‌కుమార్, కందికయాల లక్ష్మి, ఈదునూరి బుజ్జి, కళావతి, తదితరులు పాల్గొన్నారు.



# రహదారి పనులు తక్షణమే పూర్తి

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** ఖిలా వరంగల్ తూర్పు కోట బండ రోడ్డు నుండి ఎస్‌సి కాలనీ, ముదిరాజ్ వాడకు వెళ్లే ప్రధాన రహదారిని తక్షణమే పూర్తి చేయాలని ఎంసిపిఐ(యూ) నగర కార్యదర్శి జగదీశ్వర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎస్‌సి కాలనీ, ముదిరాజ్ వాడకు వెళ్లే ప్రధాన రహదారి గుండా ప్రతిరోజు వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, వాహనదారులు కంకర రోడ్డుపై ప్రయాణిస్తూ జారి పడుతున్నారని తెలిపారు. పాత రోడ్డును తవ్వి కొత్త రహదారి వేయకుండా కేవలం కంకర పోసి వదిలేయడంతో ప్రజలు నడవడానికి ఇబ్బందిగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. పనుల ఆలస్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వర్షాలు పడితే రహదారి మొత్తం బురదమయంగా మారి ప్రమాదాలకు దారితీస్తోందని, రాత్రి సమయంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని స్థానికులు తెలిపారు. చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు రావడానికే భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారులు, మంత్రి కొండా సురేఖ సమస్యను పట్టించుకోవడం లేదని, ఏ కారణంతో రోడ్డు పనులు ఆలస్యం చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని స్థానిక మహిళలు డిమాండ్ చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే రోడ్డు పనులు పూర్తి చేసి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యూ) తూర్పు కోట శాఖ కార్యదర్శి రాయినేని ఐలయ్య, నగర నాయకులు నాలివెలా రవి, బంగారు రామస్వామి, సుంచు సరోజన, బుజ్జి బోలుగుడు రాములమ్మ, ఈశ్వరమ్మ, వినోద, రాజు, శ్రీనివాస్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# కురుమ విద్యార్థి ప్రతిభ పురస్కారాలు

**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట డివిజన్ లోని కురుమ విద్యార్థి ప్రతిభ పురస్కారాలను శనివారం అందజేశారు. బీరప్ప కురుమ కుల సంక్షేమ సంఘం నర్సంపేట డివిజన్ ఆధ్వర్యంలో ఉత్తమ కురుమ విద్యార్థి పురస్కారాలను 2025–26 సంవత్సరానికి గాను పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను లక్నేపల్లిలోని బిట్స్ కళాశాలలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ మార్కులు సంపాదించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంస పత్రంతోపాటు మెమొంటోలను అందజేశారు. డివిజన్ అధ్యక్షుడు బుదగొండ భిక్షపతి కురుమ, గౌరవ అధ్యక్షులు కోరే సుధాకర్ కురుమ, ప్రధాన కార్యదర్శి కంకల రాజు కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్ము కిరణ్ కుమార్ కురుమ, కోశాధికారి కంచరాజు కురుమ, ఉపాధ్యక్షులు అమ్ము రాజేష్ కురుమ, పోతరాజు బాబు, కురుమ కోరే రాము కురుమ, ముఖ్య సలహాదారులు అమ్మరాజు కురుమ, కోరే రాజేష్ కురుమ, పోతరాజు లింగయ్య కురుమ, ఖానాపురం మండల అధ్యక్షులు పోతరాజు కుమారస్వామి కురుమ, ప్రభాకర్ కురుమ, బెల్లం బాలరాజు కురుమ, బిట్స్ కళాశాల ప్రిన్సిపల్ హరిహరన్, వివిధ మండలాల కార్యవర్గ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు కుల బాంధవులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు జూన్ 2న పిఆర్సి ప్రకటించాలి

**ప్రజాపక్షం/ మంగపేట:** జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి వెంటనే ప్రకటించి ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు శుభవార్త చెప్పాలని డిఫరెన్స్ ఏబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు గద్దం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగపేట మండల కేంద్రంలో గద్దం శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు రెండున్నర సంవత్సరాలుగా పిఆర్సి కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన ప్రతి ఆరు నెలలకు ఒకసారి డిఏలు (డిఎ) తాము ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. పిఆర్సి, డిఏ, పెన్షన్ బెనిఫిట్స్, హెల్త్ కార్డులు, పెండింగ్ బకాయిలు, వంటి ఇతరత్రా అంశాలు ఉద్యోగుల హక్కులని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రకటించిన ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల కీలక పాత్ర పోషిస్తున్నారని కావున ఉద్యోగుల పట్ల వారి సంక్షేమం పైన ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. ఇందులో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకపు శ్రీనివాస్ మాట్లాడుతూ, హెల్త్ కార్డుల పైన స్పష్టత నివ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తీగల రజిత, వెంకట నరేష్, లక్ష్మయ్య, పటాన్ ఆస్మా బేగం, రఘు, వెంకటేశ్వర్లు, జమున ధర్మరావు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక పాలనపై పోరాటానికి సిద్ధం కావాలి

**ప్రజాపక్షం / సంగెం :** ప్రజా వ్యతిరేక పాలనపై పోరాటానికి సిద్ధం కావాలని,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శనివారం హన్మకొండలోని వారి నివాసంలో సంగెం, గీసుగొండ సర్పంచులు, ఉపసర్పంచులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాలలో నెలకొన్న సమస్యలపై,పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమం, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా చేతులెత్తేసిందని విమర్శించారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, నేడు ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉందన్నారు.రైతు, నిరుద్యోగి, మహిళ, ఉద్యోగి ఇలా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. ఎక్కడికక్కడ గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ఎండగట్టాలని సూచించారు.రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా స్తంభించిపోయిందని, గ్రామాల సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు మళ్లీ గులాబీ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ తీసుకెళ్లడంతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు.అలాగే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకుబిఆర్ఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలనలో అవినీతి,అవకతవకలు జరిగాయని సర్పంచులు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సంగెం, గీసుగొండ మండలాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

### పొగాకు వినియోగం మానాలి :డిఎంహెచ్‌ఒ

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పొగాకు వినియోగం మానాలని డీఎంహెచ్‌వో మల్లికార్జున్ రావు అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లాలో పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఐడీఓసీ నుండి బస్టాండ్ ఎక్స్‌రోడ్స్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డీఎంహెచ్‌వో, సీఐ సత్యనారాయణ రెడ్డి, విద్యాశాఖ ప్రతినిధి గౌసియా బేగం, ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు వినియోగం క్యాన్సర్, గుండెజబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులకు కారణమవుతుందని తెలిపారు. కావున ప్రజలు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ ర్యాలీలో అధికారులు డా. సుధీర్, అశోక్ కుమార్, కమల్‌హాసన్ యూపీహెచ్‌సీ, బీడీకే వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వెల్లంపల్లిలో బిఆర్ఎస్‌లో చేరికలు

**ప్రజాపక్షం/పరకాల :** హనుమకొండ జిల్లా పరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రావణ్ కుమార్, నాయకుడు ఐరబోయిన అజయ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ అధ్యక్షుడు యాట వీరస్వామి ఆధ్వర్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరగా, ఆయన వారిని సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, బిఆర్ఎస్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తించిన ప్రజలు తిరిగి పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి

## పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని,బిఆర్ఎస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15, 16, 17 డివిజన్ల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో హన్మకొండలోని వారి నివాసంలో సమావేశమయ్యారు. పార్టీ సంస్థాగత బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమం, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, యువత అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. ప్రజా సమస్యలను పక్కనబెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపులతో కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు.బిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని నాయకులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల హక్కులకు భంగం కలిగే ఏ చర్యనైనా బీఆర్ఎస్ సమర్థవంతంగా ఎదుర్కొంటుందని స్పష్టం చేశారు.అలాగే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో చేపట్టి ప్రతి ఇంటికి పార్టీని చేరువ చేయాలని పిలుపునిచ్చారు. రేపటి నుంచి డివిజన్లు, గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ పరిస్థితిపై సమీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు.ఆదివారం మొగిలిచెర్ల,గోపాల్ రెడ్డి నగర్,రెడ్డిపాలెం గ్రామాలలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు.ఈ సమావేశానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# గో టు విలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## బొడ్డు శాంతిసాగర్ మాదిగ ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి



**ప్రజాపక్షం/వేలేరు :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గో టు విలేజ్ కార్యక్రమంలో బాగంగా మంగళవారం వేలేరు మండలకేంద్రంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు,మద్దెలగూడెం సర్పంచ్ హనుమకొండ మనోజ్ ఆద్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅథిధిగా ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బొడ్డు శాంతిసాగర్ మాదిగ మండలఇంచార్జ్ మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణమాదిగ గారి పోరాట ఫలితంగా ఎస్‌సిల సాధించుకున్న వర్గీకరణ ఫలాలను గ్రామంలో చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులు మళ్లీ చదువుపై దృష్టి సారించి చదువుకోవాలని ఉత్సాహంతో ఉన్న యువతకు ఎఆర్‌పిఎస్ అండగా నిలబడుతోందని తెలిపారు కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల అధ్యక్షడు కనుకం రాజయ్యమాదిగ,అధికారప్రతినిధి రామంచ యేసు,ఎంఎస్‌పి మండలప్రధానకార్యదర్శి అక్కల శంకర్,ఎంస్‌పి మండల ఉపఅధ్యక్షుడు జోగు మల్లయ్య, రాంబాబు,గొర్రె నవీన్,కొయ్యడ వెంకటస్వామి,గడ్డమీద శ్రీనివాస్,జిల్లెల్ల మహెందర్,రవి,అనీల్,వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పదవ తరగతి ఉచిత శిక్షణ

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ సమీపంలోని సత్తిగారి రవి నివాసంలో అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొల్లం రాజు వేలేరు గ్రామంలోని పదవతరగతి విద్యార్థులకు నెల రోజుల పాటు ఉచితంగా సమ్మర్ క్యాంప్ శిక్షణా తరగతులు నిర్వహించిన సంధర్భంగా శనివారం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅథిధిగా గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి హాజరై విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలలో సత్ఫలితాలు సాధించిన ప్రథమ,ద్వితీయ,తృతీయ విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు.ఈసంధర్భంగా యాదగిరి మాట్లాడుతూ పదవతరగతికి దాదాపుగా యాభై మంది విద్యార్థులు ఉచిత శిక్షణలో పాల్గొన్నారని వీరు రాబోయే పరీక్షలలో అత్యున్నత ర్యాంకులు సాధించాలని ఆశీర్వదించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్



**ప్రజాపక్షం/నల్లబెల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అకర్షితులైన బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు . శనివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని అసరవెల్లి గ్రామ బిఆర్ఎస్ మాజీ సర్పంచు నూనవత్ రాజు ఆధ్వర్యంలో మాజీ వార్డు సభ్యులు జక్కుల సాంబయ్య తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గౌరబోయిన మొగిళి ,పెంతల అశోక్ ,యాకయ్య ,రామకృష్ణ ,ప్రసాద్ ,నాగరాజ్ ,కన్నయ్య ,యశ్వంత్ ,కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎంఎల్ఎ దొంతి మాధవరెడ్డి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు . ఈసందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పాల కాపాడుకుంటనని ఆపదలో ఆదుకొనుటకు ఎప్పుడు ముందు ఉంటనని చెప్పారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మలోతు చరన్‌సింగ్ ,పార్టీ నాయకులు మాలోతు మోహన్‌నాయక్ ,జలగం రాజు ,తదితరులు పాల్గొన్నారు .

# ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై బనాయించిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** ప్రముఖ రాజకీయ సామాజిక విశ్లేషకుడు ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై బనాయించిన అక్రమ కేసులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెంటనే ఉపసంహరించుకోవాలని శనివారం ప్రగతిశీల ప్రజా సమితి పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు భూక్య దుర్గయ్య నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై జనసేన, ఏపి సిఎం చంద్రబాబు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కుమ్మక్కై ప్రజల పక్షాన ప్రశ్నించే ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. నాగేశ్వర్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నప్పటికీ దురుద్దేశ్యంతో కేసులు పెట్టి మానసికంగా దెబ్బ తీయాలని చూస్తున్నారని, అక్రమ కేసులు పెట్టి ప్రశ్నించే గొంతులను భయాందోళనలకు గురిచేయాలని ప్రభుత్వాల పాలనలో ఇదొక కుట్రని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు ద్వారా ప్రజా ప్రతినిధులు రాజ్యాంగం హక్కులను కాలరాస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై వివిధ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులను వెంటనే రద్దు చేయకపోతే ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో వామపక్ష ప్రజా సంఘాల ప్రగతిశీల ప్రజా సమితి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఏపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కులం పేరుతో దూషణ

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని పీచర గ్రామానికి చెందిన ఏలూరి కళ్యాణ్ అనే మాదిగ కులానికి చెందిన వ్యక్తిని అదే గ్రామానికి చెందిన ఓవ్యక్తి కులం పేరుతో దూషించాడని కళ్యాణ్ శనివారం కన్నీటి పర్యంత మయ్యారు.కళ్యాణ్ వివరాల ప్రకారం పీచర గ్రామంలో ఉపాధిహామీ పనుల నిర్వహణలో భాగంగా రోజువారిగా ఉపాధి హామీ కూలీలకు ఫేస్ సియల్స్ చేసే క్రమంలో ఓవ్యక్తి మాదిగ వాడు ఫోటోలు తీయడమేమిటని దుర్భాషలాడినట్లు తెలిపారు.

# ప్రీ స్కూల్ లో విద్యార్థుల నమోదు

**ప్రజాపక్షం/నర్సంపేట:** ప్రీ స్కూల్ లో విద్యార్థుల నమోదు వేగవంతం చేయాలని ఎసిడిపిఒ జ్యోతి అన్నారు. నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి సెంటర్ 2 లో అమ్మ మాట బంగారు బాట కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమాన్ని ఎసిడిపిఒ శనివారం ప్రారంభించారు. అనంతరం విద్యారంభ సర్టిఫికెట్లను పిల్లలకు అందించారు. ఈసందర్భంగా ఎసిడిపిఒ జ్యోతి మాట్లాడుతూ ప్రీ స్కూల్ (2.5 ఏండ్ల ) పిల్లల నమోదు ప్రక్రియతో పాటుగా అంగన్వాడీ కేంద్రాల్లో 56 ఏండ్లు పూర్తి అయిన పిల్లలకు విద్యారంభం సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందని, ఈ సర్టిఫికెట్ ఒకటో తరగతికి ఉపయోగపడనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ముందుగా అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు ఉచిత దుస్తులను పంపిణీ చేశారు. అంగన్‌వాడి పరిధిలో అర్హులైన 3 నుండి 6 సంవత్సరాల అర్హులైన పిల్లలను గుర్తించి నమోదు చేయించినట్లు తెలిపారు.

ఆట పాటలతో, రకరకాల వస్తువులతో పిల్లల్లు నేర్చుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. చదవడానికి, రాయడానికి కావలసిన నైపుణ్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. అంగన్‌వాడిలో చదువు సమగ్రాభివృద్ధికి నెలవన్నారు.సూపర్వైజర్ అరుణ, ఇటుకాలపల్లి సెంటర్ 2 టీచర్ రమాదేవి, మిగతా అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట..

**ప్రజాపక్షం /నడికూడ:** 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నడికూడ మండల కేంద్రంలోని 2,3 అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించగా సూపర్వైజర్ హేమలత పాల్గొని మాట్లాడుతూ ప్రీ స్కూల్ సర్టిఫికెట్స్ అందజేశామని ఆ తర్వాత పిల్లలకు యూనిఫామ్స్ పంపిణీ చేశామని మూడు సంవత్సరాలలోపు పిల్లలను నమోదు చేసుకున్నామని అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి అంగన్వాడీ పిల్లలు వారి తల్లులు,అంగన్వాడీ టీచర్లు సంపూర్ణ,అనిత,వినోద పాల్గొన్నారు.

# పబ్లిక్ గార్డెన్‌లో ఆరోగ్య అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో ప్రెసిడెంట్ రాజిరెడ్డి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య అవగాహన సదస్సు అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ సదస్సులో నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ యొక్క విశిష్ట ప్రయోజనాలపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఇన్సూరెన్స్ అసోసియేట్ పార్ట్నర్ రమేష్ మాట్లాడుతూ మార్కెట్‌లోని ఇతర కంపెనీలు అందించని అనేక విశిష్ట ఫీచర్లను నివా బుపా పాలసీలు కల్పిస్తున్నాయని వాకర్స్‌కు సవివరంగా వివరించారు.నివా బుపా పాలసీ ప్రత్యేక ఆకర్షణలలో భాగంగా అన్‌లిమిటెడ్ పాలసీలో భాగంగా కస్టమర్లు తమ అవసరానికి అనుగుణంగా అన్‌లిమిటెడ్ పాలసీని వినియోగించుకునే వెసులుబాటు ఉందని,ఇది ఎంతో ప్రయోజనకరమైన ఫీచర్ అని, ఎటువంటి నిరీక్షణ కాలం (వెయిటింగ్ పీరియడ్ ) లేకుండా, సుమారు 142 రకాల ప్రీఎగ్జిస్టింగ్ వ్యాధులకు పాలసీ తీసుకున్న మొదటి రోజు నుండే కవరేజ్ లభిస్తుందని,ఈ పాలసీని కేవలం మన దేశంలోనే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాల్లో కూడా వినియోగించుకునే వెసులుబాటును బోర్డర్‌లెస్ ఆప్షన్ ద్వారా సంస్థ కల్పించిందన్నారు.

క్లెయిమ్ బోనస్ పరంగా కస్టమర్లకు ఇదొక వరం కాగా, వరుసగా ఐదేళ్ల పాటు ఎలాంటి క్లెయిమ్ చేయని కస్టమర్లకు, ఆరో సంవత్సరంలో ప్రీమియంపై ఏకంగా 30 శాతం రాయితీ లభిస్తుందని,చెల్లింపు సౌలభ్యంలో కస్టమర్ల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ప్రీమియం భారం కాకుండా ఉండేందుకు ఇఎంఐ పద్ధతిలో చెల్లించే అద్భుతమైన సదుపాయం కూడా ఉందన్నారు

**నడక ఎంత ముఖ్యమో.. బీమా కూడా అంతే ముఖ్యం**

ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ గుడిపెల్లి రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజూ మన ఆరోగ్యకరమైన నడక ఎంత ముఖ్యమో, మన నిత్యజీవితంలో ఆకస్మిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు ఆరోగ్య భీమా కూడా అంతే ముఖ్యం అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుచూపుతో పాలసీని తీసుకోవాలని, తద్వారా కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సదస్సులో వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రెసిడెంట్ గౌరు రాజిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఆకినెపల్లి రవిగుప్త, జనరల్ సెక్రటరీ అబ్దుల్ కరీం ట్రెజరర్ సుంకర రవి, సెక్రటరీ గుడిపెల్లి రాజిరెడ్డి, ఇ.సి. సభ్యులు రమణారెడ్డి , హరికృష్ణ, వీరితో పాటు ఈ ప్రతిష్టాత్మక అవగాహన సదస్సులో డాక్టర్ రమేష్, డాక్టర్ భగీరథ, వేణు, గోపి,స్రవంతి రెడ్డి , సత్యా మౌళిక మరియు పెద్ద సంఖ్యలో వాకర్స్ పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## నందగామ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలం పరిధిలోని నందిగామ గ్రామంలో శనివారం డబుల్ బెడ్రూమ్ కాలనీ యందు పౌర హక్కుల దినోత్సవం ను గ్రామ సర్పంచ్ ఆకుల స్వప్న స్థానిక ఏంఆర్ఓ శ్రీనివాస్ అధ Zyక్షతన నిర్వహించుట జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో జోగిని వ్యవస్థ, రెండు గ్లాసుల పద్దతి, బాల్య వివాహాలు, మూడ నమ్మకాలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, అంగన్‌వాడి టీచర్, వార్డు మెంబెర్స్, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు ఆకుల రమేష్, గ్రామస్థులు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**ప్రజాపక్షం/మెదక్ :** ధాన్యం కొనుగోలు వేగవంతం చేసీ, లేబర్ హమాలీలను పెంచాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారలును ఆదేశించారు. శనివారం చిలిపిచేడ్ మండలంలోని గౌతపూర్ గ్రామ శివారులో దక్కన్ ఆగ్రో రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ గోదాంను అదనపు కలెక్టర్ నగేష్ సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని నర్సాపూర్ రెండు గోదాములకు పంపిస్తామని, మిగతావన్నీ ఆగ్రో దక్కన్ గోదాం లోనే ధానయ్ం బస్తాలను ఖాళీ ఇచ్చేస్తామన్నారు. లేబర్ ను పెంచి తొందరగా లారీలో ఉన్న ధా న్యాన్ని ట్రాక్టర్ లో ఉన్న ధాన్యాన్ని దించుకోవాలని ఇన్చార్జ్ తాహసిల్దార్ కు ఆదేశించారు. ఇన్చార్జి తహసిల్దార్ జహీర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రానికి చెందిన రాపోలు వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం, నిత్యావసరాలు, కూరగాయాలను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ బాద్యులు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు దాతల సహకారంతో చేయూతనందిస్తున్నట్లు శ్రీనివాస్‌కు ట్రస్ట్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి హరీష్, కోశాధికారి వర్రె కుమారస్వామి, యువజన నాయకులు బైరు భార్గవ్, మృతుని కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన పీఏసీఎస్ చైర్మన్

### బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** జఫర్‌గడ్‌లో అనారోగ్య సమస్యలతో మృతిచెందిన బల్లెపు బిక్షపతి భౌతిక కాయానికి పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, స్థానిక సర్పంచ్ కుల్ల మోహన్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు మంచాల ఎల్లయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. వారి వెంట పాక్స్ డైరక్టర్ వాంకుడోత్ శంకర్, మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య, రాజేష్, రమేష్, పాల్గొన్నారు.

## ఎన్నికల హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు



**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట మున్సిపాలిటి పరిదిలోని 6వ వార్డులో తాగునీటి ఇబ్బంది తీర్చుతానని హామీ ఇచ్చిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు నెరవేర్చారు. గాయంతి యాదవ సంఘంలో గురువారం బోరు బావి తవ్వకం పనులను స్థానిక కౌన్సిలర్ పుట్టి సందీప్ ప్రారంబించారు. గత మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బాగంగా నీటి ఎద్దటి నివారణకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారం బోరు వేశారని కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య నాగరాజు, వైస్ చైర్మెన్ పోచమ్మల నవనీత గణేషలు సంఘం స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. వారి మార్గదర్శకంలో కౌన్సిలర్ సందీప్ పనులు చేపట్టారు. బోరులో నుండి పుష్కలంగా నీరు రావడంతో యాదవ సంఘం సభ్యులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే, చైర్మెన్, కౌన్సిలర్‌కు సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జల హనుమాన్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

### ఆలయ కమిటీ చైర్మన్ కాటం బిక్షపతి గౌడ్



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండలంలోని పెద్ద చింతకుంట గ్రామ శివారులో వెలసిన శ్రీ జల హనుమాన్ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నూతన జల హనుమాన్ కమిటీ చైర్మన్ కాటం బిక్షపతి అన్నారు. శనివారం జల హనుమాన్ ఆలయంలో శ్రీ జలాంజనేయ స్వామికి పంచామృత అభిషేకం సింధూర లేపనం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించాగ భక్తులు పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం శ్రీ జల హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ కాటం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ, గతంలో చిన్న ఆలయంగా ఈ జల హనుమాన్ ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ పుణ్య క్షేత్రంగా మారిందన్నారు. ఈ ఆలయ ఆవరణలో ఇప్పటికే భారీ హనుమాన్ విగ్రహం, సుబ్రహ్మణ్యస్వామి ఆలయం, ఎల్లమ్మ దేవి ఆలయలు ఉండగా ప్రస్తుతం శ్రీరామ మందిరం ఆలయాన్ని నిర్మించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఇందుకు దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ఆలయ కమిటీ చైర్మన్ కాటం బిక్షపతి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** మండల పరిధిలోని వీరోజీ పల్లి గ్రామానకి చెందిన శ్రావణి 25,000 రూపాయలు, బద్దారం గ్రామానికి చెందిన జయంత్ 28,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన చెక్కులను శనివారం నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి, భూపాల్ రెడ్డి లబ్దిదారులకు సీఎంఆర్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దత్తు, మాజీ సర్పంచ్లు రవి, విట్టల్ గౌడ్, శంకరయ్య, శంకర్ గౌడ్, మాణిక్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు యాదుల, నాయకులు కాజా, తదితరులు పాల్గొన్నారు.

## అగ్రోస్ ఎరువుల దుకాణం ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/వెల్దుర్తి:** మాసాయిపేట మండల కేంద్రంలో అగ్రోస్ ఎరువుల షాపు ను ఏవో కవిత, చేగుంట ఎస్ఐ చైతన్య రెడ్డి టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ కాపీ లు, బిల్లు బుక్ లు, విత్తననిల్వ లు, ఎరువుల నిల్వలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎరువుల, విత్తన విక్రయాల్లో డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రైతులకు రసీదు తప్పని సరిగా ఇవ్వాలని, బిల్లు పైన రైతు సంతకాలు తీసుకోవాలని, స్టాక్ బోర్డు, ధరల పట్టిక తప్పని సరిగా ప్రతి రోజూ రాయాలని సూచించారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు









**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లా కేంద్రంలో ని సింగరేణి భవనంలో భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ ఇండస్ట్రియల్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దేవన్ మాట్లాడుతూ, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, అందులో భాగంగా ఐటీ రంగాన్ని ప్రభుత్వంలో ఉండి అభివృద్ధి చేస్తున్న నాయకుడు శ్రీధర్ బాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐఎన్‌టియుసి నాయకులు కౌన్సిలర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఐటీ, భారీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు 57వ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు కేక్ కట్ చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నిండు నూరేళ్లు జీవించి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ఇంకా మంచి ఉన్నతమైన పదవులు పొంది తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, కుమారస్వామి, గ్రంథాలయ సిబ్బంది, లైబ్రేరియన్ జీ రాణి, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

### కాటారంలో

**ప్రజాపక్షం/కాటారం:**మండలకేంద్రంలో కాంగ్రేస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 57వ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహిచారు.ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ముందుకు సాగాలని ప్రార్థించారు.అనంతరం ప్రధాన కూడలి వద్ద భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేసారు.అనంతరం పేద ప్రజలకు పండ్లు,స్వీట్లు పంపిణి చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడుతూ ఆయన నాయకత్వంలో రాష్ట్ర మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,ఏఎంసీ చర్మెన్ పంతకాని తిరుమల,జిల్లా అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య,మంథని డివిజన్ అధ్యక్షుడు చీమల సందీప్,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అజ్మీర కిషన్ నాయక్,మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి,మాజీ జడ్పిటిసి ఆంగోత సుగుణ, ఉపసర్పంచ్ కొండగొర్ల బానయ్య, ఎంపిటిసి జాడి మహేశ్వరి, కాంగ్రేస్ నాయకులు గంటదేవదాస్,కడారి విక్రమ్, పసుల మొగిలి, కొండగొర్ల రామ్‌నారాయణ, బీరెల్లి మహేష్, గజ్జల రాజెందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మహాదేవపూర్‌లో

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 57వ జన్మదిన వేడుకలను మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహిచారు.ఈ సందర్భంగా కాంగ్రేస్ నాయకులు మండలకేంద్రంలోని శ్రీపాద చౌక్ వద్ద భారీ కేక్ కట్ చేసి,టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసారు.అదేక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో పిఏసిఎస్ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజక వర్గ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నారని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మహా నాయకుడని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు,కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్,సర్పంచ్ హసీనా బానో,సీనియర్ నాయకుడు కట్కం అశోక్,మాజీ ఎంపిపి రాణీ బాయి,సీనియర్ నాయకడు వామన్ రావు,గుడాల శ్రీనివాస్,నాయకులు బిర్రి శ్రీనివాస్,ఐత తిరుపతి రెడ్డి,మాజీఉప సర్పంచ్ మోతె సాంబయ్య,కోట సమ్మయ్య,కడార్ల నాగరాజు,చేకుర్తి శంకర్,మోతె సమ్మయ్య, సర్పంచ్ ఆకుల రాజయ్య,ఉప సర్పంచ్ తుంగల శ్రీజ,వార్డు సభ్యులు నయ్యూమొద్దీన్, మహ్మద్, గడ్డం స్వామి, చీర్లవంచ చంద్రశేఖర్, కృష్ణమూర్తి, వీరమల్ల రాజబాబు, రోగుల మధు, అంబాల దుర్గప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శి పనితీరు భేష్



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఫయాజ్ తన అద్భుతమైన పనితీరుతో ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఆయన నిరంతరం గ్రామాభివృద్ధి కోసం శ్రమిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని స్థానికులు కొనియాడుతున్నారు. ఆయన ప్రతిరోజు ఉదయాన్నే గ్రామానికి చేరుకుని,సమయపాలన పాటిస్తూ విధుల్లో పాల్గొంటున్నారు. గ్రామ సర్పంచ్ బియ్యని శివకుమార్,ఇతర ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ స్థానిక సమస్యలపై చర్చిస్తున్నారు. గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటిని తక్షణమే పరిష్కరిస్తున్నారు. అందరినీ కలుపుకుంటూ మైదంబండ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందిస్తూ, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న కార్యదర్శి ఫయాజ్ పనితీరుపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రక్తదానం చేసిన ఉపసర్పంచ్



**ప్రజాపక్షం/రామగిరి :** శనివారం తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా నాగేపల్లి గ్రామ ఉపసర్పంచ్, యాసం సతీష్ ఉప సర్పంచ్ గ రక్తదానం చేసి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా యాసం సతీష్ మాట్లాడుతూ, రక్తదానం మహాదానం అని,ఒకరి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారురక్తదానం మహాదానం అని, ఒకరి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.మంత్రి శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ రక్తదాన కార్యక్రమం సామాజిక సేవకు నిదర్శనంగా నిలిచింది.

## పరిహారం చెల్లించే వరకు పనులు జరగనివ్వం

**ప్రజాపక్షం/ముత్తారం :** పరిహారం చెల్లించే వరకు పనులు జరగనివ్వమంటూ నేషనల్ హైవే రోడ్డు పనులను శనివారం భూ నిర్వాసిత రైతులు అడ్డుకున్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పోతారం గ్రామంలో జాతీయ రహదారి విస్తరణ కోసం భూములు కోల్పోతున్న రైతులు,నష్టపరిహారం చెల్లించకుండా పనులు చేపట్టేందుకు వచ్చిన నేషనల్ హైవే అధికారులను అడ్డుకున్నారు.మూడేళ్లుగా పరిహారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని, న్యాయం జరిగే వరకు భూముల్లో పనులు జరగనివ్వమని వారు నిరసన వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కె.హైమావతి



**ప్రజాపక్షం/సిద్దిపేట:** రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ గురించి సివిల్ సప్లై,డిఆర్డీవో,పిఏసిఎస్,రెవెన్యూ,మార్కెటింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్‌తో కలిసి జూమ్ సమావేశం ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యానికి ట్రక్ షీట్ జనరేట్ చేసి టాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అలాగే దిగుమతి కాగానే మిల్లర్ అక్నాలెజ్మెంట్ పూర్తి అయ్యేలా మానిటర్ చేయాలని అధికారులను ఆదేశించారు.మిల్లులో దిగుమతి జాప్యం కలుగుతుంది కనుక స్థానిక మండలాల్లో గోదాములను అన్వేషించి అందులో ధాన్యం దిగుమతి చేయించాలని ఏపిఎంలను ఆదేశించారు.రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి జూన్ మొదటి వారంలో కొనుగోలు కేంద్రాలు మూసివేసేలా పని చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి తనుజ,డిఎం సివిల్ సప్లై గోపి కృష్ణ,డిఆర్డీవో జయదేవ్ ఆర్య,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తెచ్చిన డిస్కంతో ఉచిత విద్యుత్‌కు ఉరితాడు

### పగటి పూట ఉచిత విద్యుత్ 7గంటలు ఇచ్చేందుకు కుట్ర చేస్తున్న కాంగ్రెస్

### రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

### మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/సిద్దిపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తున్న రైతు డిస్కం వల్ల రైతులకు ఉచిత విద్యుత్ ఉరితాడు పడబోతుందని మాజీ మంత్రి, డిప్యూటి ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు అన్నారు. రైతు డిస్కం పేరుతో పగటిపూట మాత్రమే 7. 8 గంటలు కరెంటు ఇచ్చి రైతులనుమోసం చేసే కుట్ర చేస్తుందని ఆరోపించారు. శనివారం రాత్రి నంగునూర్ మండలం ముండ్రాయి గ్రామ రైతులను కలసి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ రైతు డిస్కంకు కేవలం సోలార్ పవర్ మాత్రమే కేటాయిస్తారని, అంటే పొద్దున సూర్యుడు వచ్చిన తర్వాతనే మోటర్లు ఆన్ అవుతాయని, సాయంత్రం 5గంటలకు మోటర్లు బంద్ అవుతాయన్నారు. దీంతో రైతులకు కేవలం 7 నుండి 8 గంటల మాత్రమే కరెంటు వస్తుందన్నారు. గత బిఆర్ఎస్ హయాంలో భూముల ధరలు ఆకాశాన్ని అంటితే కాంగ్రెస్ పాలనలో నేల చూపులు చూస్తున్నాయని విమర్శించారు. రైతులను ఆదుకుంటానని చెప్పిన కాంగ్రెస్ సర్కార్ రైతు బంధుకు ఎగనామం పెట్టిందన్నారు. కేవలం 3 ఎకరాలకు వరకు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రైడు ధాన్యం లేకుండ చేసి కటింగ్ పేరిట రైతులను నిలువున దోచుకుంటున్నారన్నారు. సిద్దిపేట మండలం పుల్లూరు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు సందర్శించారు. గత 12 రోజులుగా కొనుగోళ్లు నిలిచిపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు మాజీ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఆర్టీఓతో పోన్‌లో మాట్లాడి కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** శనివారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కమ్మగోని చౌదరి గౌడ్ అధ్వర్యంలో ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం బస్టాండ్ లోని ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ ఐటీ రంగాన్ని దేశంలోనే నెంబర్ వన్ చేస్తూ రోజుకి 20 గంటలకు ప్రజలకు సేవలందిస్తూ ప్రజా నేతగా, తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో పేరుపొందిన నేతగా శ్రీధర్ బాబు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్,యువజన కాంగ్రెస్ నాయకులు కోల అనిల్ యాదవ్,యువజన కాంగ్రెస్ పెద్దపల్లి మండల ఉపాధ్యక్షులు అరగొండ రాజ్ కుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద శంకర్,బొడ్డుపల్లి అశోక్,కీర్తి రాజయ్య,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిటవేన వినోద్ యాదవ్,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గడ్డం సాయి,కీర్తి హరీష్, మద్దుల ప్రశాంత్,కనుకుంట్ల సదానందం,కరుపాకల రవి,వెంకటేష్,గుర్రాల రాజు,సిరిసిల్ల శంకర్, చిటవేన మోహన్,కాంగ్రెస్ నాయకులు బండి మల్లేష్, యాదవ్,రవితేజ,కొయ్యడ నాగరాజు,చింతల కుమార్,సారంగం, శివ గౌడ్,రమేష్, లోకేష్ ,రాజ్ కుమార్,అజయ్,రంజిత్,ప్రశాంత్,శ్రవణ్‌లు పాల్గొన్నారు.

**ముత్తారం :** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య ఆధ్వర్యంలో జరిగాయి.శనివారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో అడవి శ్రీరాంపూర్ గ్రామ శివారులోని కోయ చెరువు వద్ద శనివారం ఉపాధి హామీ కూలీలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య ఆధ్వర్యంలో శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్ మోహన్ రావు,స్థానిక సర్పంచ్ అన్నపూర్ణ ఉపేందర్ తో పాటు హాజరై ఉపాధి హామీ కూలీల సమక్షంలో నాయకులు మంత్రి జన్మదిన కేక్ కట్ చేసి,కూలీలకు స్వీట్లను పంపిణీ చేసిన అనంతరంఎండ తీవ్రత అధికంగా ఉన్నందున దాదాపు 500 మంది ఉపాధి హామీ కూలీలకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.ఈ సందర్భంగా మద్దెల రాజయ్య మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## నూతన ఎంపిడిఓను సన్మానించిన కొడవటూర్ సర్పంచ్



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** బచ్చన్నపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడిఒ)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారిణి లావణ్యను శనివారం కొడవటూరు గ్రామ సర్పంచ్ నీల కవిత, మాజీ ఎంపీటీసీ నీల మురళి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ కొడవటూర్ గ్రామాభివృద్ధికి, పెండింగ్ పనుల పూర్తికి తమ వంతు సహకారం అందించాలని నూతన ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## సూర్యాపేట, జనగామ, సిద్దిపేట రైల్వేలైన్‌కు విజ్ఞప్తి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** సూర్యపేట జనగామ సిద్దిపేట మీదుగా సుమారు 120 కి.మీ. తన బ్రాడ్ గేజ్ రైల్వే మార్గాన్ని నిర్మించాలని సీనియర్ పాత్రికేయులు బులుసు ఈశ్వర్ కుమార్, కన్నా పరుశరాములు కేంద రైల్వే మంత్రిని కోరారు. ఈ మేరకు వారు వినతిపత్రం పంపించడం జరిగింది. ఈ మార్గం ఏర్పాటుతో కాజీపేటపై ఒత్తిడి తగ్గడంతో పాటు సూర్యపేట, జనగామ, హుస్నాబాద్, సిద్దిపేట ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. 2026–27 రైల్వే బడ్జెట్‌లో ఈ ప్రాజక్టుకు సర్వే, నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ ప్రాజెక్టును వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కేటగిరి కింద పరిగణించాలని కోరారు. సౌత్ సెంట్రల్ రైల్వే జోన్‌కు ఈ లైన్ సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేయాలన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను మన్నించి ఈ ప్రాజెక్టుకు ఆమోద ముద్ర వేసి మా ప్రాంత అభివృద్ధికి తోడ్పడగలరని విజ్ఞప్తి చేశారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉండాలని గ్రామ సర్పంచ్ రాళ్లపల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. మండలంలోని షాపల్లి గ్రామంలో సర్పంచ్ సుభాష్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్స్ హైధరాబాద్ వారి సహకారంతో మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా 200 మంది ప్రజలను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎలాంటి రోగాలు బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ రకాల పరీక్షలు నిర్వహించినిర్వహించి గ్రామస్థులకు ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయితి సెక్రటరీ చలపతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాల్య విహాలపై అవగాహన కలిపిస్తున్న కళాబృందం

**ప్రజాపక్షం/రేగోడు:** మండల కేంద్రంలోని శుక్రవారం రాత్రి మక్త వెంకటాపురం గ్రామంలో సర్పంచ్ నాగమెల్ల సంగమేశ్వర్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం బాల విహాల పై అవగాహన కల్పించారు సైబర్ నేరాల పై రోడ్డ భద్రత మూఢనమ్మకాల పాటల రూపంలో నాటకాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎస్సై పోచయ్య గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు